ప్రజాశక్తి
శుక్రవారం 26 మే 2023

శ్రీ సత్యసాయి

అంబేద్కర్ భవనం నిర్మించాలి

పెనుకొండ : పెనుకొండ పట్టణంలో బిఆర్ అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించడంతో పాటు భవనం నిర్మించి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరుతూ గురువారం విజయవాడలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను దళిత సంఘాల నాయకులు కోరారు. దానిపై మంత్రి సానుకూలంగా స్పందిం చారని హైకోర్టు న్యాయవాది శివరామకష్ణ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దండోరా రామాం జి, నరసింహ మూర్తి, నరసింహు లు, కోనాపురం కొళ్లప్ప, రవికుమా ర్, టెంపో శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రి మేరుగ నాగార్జునకు వినతి పత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

- విచ్చలవిడిగా వెలుస్తోన్న బిర్యానీ పాయింట్లు
- నాశిరకం వంటలతో ఆరోగ్యానికి చేటు
- నిషేధిత రంగులు, ఎసెన్స్‌ల వినియోగం

బిర్యానీ...జాగ్రత్త సుమీ..!

బిర్యానీ... చాలా మందికి ఇష్టమైన ఆహార పదార్థం. బిర్యానీ ఎక్కడ బాగుందన్నా ఆ హోటల్ అడ్రస్ కనుక్కొని మరీ వెళ్లి అక్కడ తింటారు. మాంసాహార ప్రియులు అయితే చికెన్ ముక్కలేనిదే ముద్ద మింగరు. బిర్యానీకి డిమాండ్ పెరగడంతో చాలా మంది వ్యాపారులు చిన్నచిన్న బిర్యానీ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. రూ.80, రూ.90, రూ.100, రూ.120 ఇలా తక్కువ ధరలకే బిర్యానీని అందిస్తున్నారు. తక్కువ ధరలకే ముక్కతో కూడిన భోజనం లభిస్తోందన్న ఆశతో తినడం అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నట్లు అవుతోంది. చిరు వ్యాపారం పేరుతో ఎవరూ పడితే వారు బిర్యానీ పాయింట్ అంటూ విక్రయాలు చేస్తున్నారు. వారికి ఉపాధి లభించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఈ ముసుగులో కొందరు వ్యాపారులు నాణ్యతలేని బిర్యానీని తయారు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుండడం ఆందోళనను కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి నాశిరకంగా బిర్యానీ సెంటర్లు అనేకం వెలిశాయి. కంటికి ఇంపుగా కన్పిస్తున్నాయని ఇలాంటి వాటిని తినడం వల్ల అనారోగ్యాన్ని కొని తెచ్చుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ కేంద్రాల్లోనూ ఇబ్బడిముబ్బడిగా బిర్యానీ పాయింట్లు వెలుస్తున్నాయి. కార్పొరేట్ హోటళ్లలో అయితే రూ.300 నుంచి రూ.600వరకు బిర్యానీలను అమ్ముతున్నాయి. అదే బిర్యానీ పాయింట్లలో అయితే రూ.100కు లోపుగానే ఇస్తున్నారు. బిర్యానీ తక్కువ ధరకు వస్తుందంటూ లొట్టలేసుకుని తింటున్నారు. నాణ్యతలేని ఇలాంటి వాటిని తినడం వల్ల వాటిని తింటున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. అనంతపురం నగరంలో ఎక్కడ చూసినా ఏ ప్రధాన కూడలి చూసిన బిర్యానీ సెంటర్‌లే దర్శనమిస్తాయి. విద్యుత్ నగర్ సర్కిల్, ఆర్‌టిసి బస్టాండ్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, రాజు రోడ్, సుభాష్ రోడ్, తపోవనం, రుద్రంపేట బైపాస్, బెంగళూరు హైవేకి ఇరువైపులా, సంగమేష్ సర్కిల్, కలెక్టరేట్ సర్కిల్, రామ్‌నగర్, కళ్యాణదుర్గం రోడ్, బళ్లారి బైపాస్, వంటి కూడళ్లతో, వీధివిధినా బిర్యానీ సెంటర్లు వెలిశాయి. ఉమ్మడి జిల్లాలో ధర్మవరం, కదిరి, హిందూపురం, తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు తదితర ప్రాంతాల్లో అనేక బిర్యానీ సెంటర్లు ఉన్నాయి. కుటుంబానికి సరిపడే బకెట్ బిర్యానీ, బుట్ట బిర్యానీ, కుండ బిర్యానీ, బొంగులో బిర్యానీ, ఇలా అనేక ముద్దు పేర్లతో బిర్యానీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. ఈ బిర్యానీ పాయింట్లన్నిటికీ లైసెన్సులు ఉన్నాయా.. వీరిపై నియంత్రణ ఎవరు చూస్తున్నారు... ఒక వేళ తిన్నవారు అనారోగ్యం పాలైతే బాధ్యులెవరు అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానం లేదు. అతి తక్కువ రేటుకు లభిస్తున్న బిర్యానీలో నాణ్యత ఏ మేరకు ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఆహార కల్తీ, నాణ్యతను పర్యవేక్షించాల్సిన ఆహార భద్రతా విభాగం, నగర పాలక సంస్థ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వీటిపై ఎక్కడా పర్యవేక్షన చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. భోజన ప్రియులను ఆకర్షించేందుకు బిర్యానీలో విచ్చలవిడిగా రంగులు, ఎసెన్స్ వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అనంతపురం నగరంలో పేరు మోసిన రెస్టారెంట్‌లు మొదలు చిన్నా చితకా అన్ని బిర్యానీ సెంటర్లలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నవి మచ్చుకు కొన్ని మాత్రమే ఉంటున్నాయి. బిర్యానీ పాయింట్‌లు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నా పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేనట్లు ఉంది. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రం అధికారులు హడావుడి చేసి, ఆ తరువాత మిన్నకుండిపోతున్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న మాంసాహార వంటకాలపై కల్తీ నియంత్రణ అధికారులు ఎందుకు దృష్టి సారించడంలేదన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

ఇష్టానుసారం వ్యాపారాలు

బిర్యానీ పాయింట్ల ఏర్పాట్లలో నిబంధ నలకు తిలోద కాలు ఇచ్చి, ఇష్టాను సారం వ్యాపారాలు చేస్తు న్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విచ్చల విడిగా కొనసాగుతున్న బిర్యానీ పాయింట్లకు లైసెన్స్‌లు ఉన్న దాఖలాలు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ రోడ్లపై పాయింట్‌లు ఏర్పాటు చేసుకుని విక్రయాలు చేస్తుంటారు. ఇలాంటి ఆహారం వల్ల ప్రజలకు ఏమైనా అనారోగ్యం సంభవిస్తే అందుకు బాధ్యులెవరన్న ప్రశ్నకు సమాధానం లేదు. నిల్వ ఉంచిన మాంసాహార పదార్థాలను భుజిస్తే క్యాన్సర్ బారిన పడతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చికెన్, మటన్, బిర్యానీ, తయారీల్లో ఎసెన్స్, సింథటిక్ రంగులు అధికరంగా వేస్తుండటంతో క్యాన్సర్ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. హోటల్స్‌లో చికెన్, మటన్, రొయ్యలు ఎక్కువ రోజులు డ్రీప్ ఫ్రిజ్‌లో ఉంచి వాడుతున్నారు. నిల్వ మాంసం తింటే అజీర్ణం సమస్యలు, ముఖ్యమైన అవయవాలు పని చేయకపోవటం వంటి సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆహార భద్రత ప్రమాణాలతో ఆహార పదార్థాలు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కదిరిలో కార్పొ'రేట్' దందా..!

జోరుగా ముందస్తు అడ్మిషన్లు - మొద్దు నిద్రలో విద్యాశాఖ

విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చేరే విధంగా చొరవ తీసుకొని సులభమైన రీతిలో ఇంగ్లీష్ బోధించే విధంగా చర్యలు తీసుకుంటామన్న ప్రభుత్వపు మాటలు క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోవటం లేదు. ప్రభుత్వపు మాటలకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలోని కొంతమంది విద్యార్థులు కార్పొరేట్ స్కూల్లో ముందస్తుగా అడ్మిషన్లు పొందుతున్నారు. కార్పొరేట్ స్కూళ్లలో 2023-2024 విద్యాసంవత్సరానికి కదిరి పట్టణంలో అడ్మిషన్లు జోరందుకున్నాయి. ముందస్తు ప్రవేశాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులతో నిలువుదోపిడీ ప్రారంభమైంది. టెక్నో, ఈ టెక్నో జనరల్, ఒలంపియాడ్ అంటూ రకరకాల పేర్లతో పలు ప్రయివేటు పాఠశాలలు అడ్మిషన్ల దందాకు దిగాయి. విద్య హక్కు చట్టం నిబంధనల ఉల్లంఘించి యథేచ్ఛగా అడ్మిషన్లు కొనసాగుతున్నా విద్యాశాఖాధికారులు నిద్రమత్తులో జోగుతుండడం విమర్శలకు తావిస్తోంది. ఎల్‌కేజీ, యూకేజీ సీట్లకు అధిక డిమాండ్ ఉండగా, అతర్వాత తరగతులకు భారీ స్థాయిలో ఫీజులు నిర్ణయించి అడ్మిషన్ చేయించుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కదిరి పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్

ప్రజాశక్తి - కదిరి టౌన్

కార్పొరేటు స్కూల్స్‌లో అడ్మిషన్ల పక్రియ ఇష్టారాజ్యంగా తయారైంది. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. నర్సరీ నుంచి పైతరగతులకు ముందస్తు అడ్మిషన్లకు తెరలేపి అందిన కాడికి దండుకుంటున్నాయి. కేవలం నర్సరీకే రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకూ ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయి. స్కూల్ యూనిఫాం, పుస్తకాల కోసం రూ. 5వేల దాకా దండుకుంటున్నాయి. వీటన్నింటినీ ముడిపెట్టి ముందుగానే సగం ఫీజు చేల్లిస్తే పుస్తకాలు కూడా పంపిణీ చేసేస్తున్నారు. నర్సరీ ఆపై తరగతుల విద్యార్థులకు భారీ మొత్తంలో ఫీజును నిర్ణయించి ముందస్తుగానే వసూలు చేసేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఏప్రిల్ మాసంలోనే వేసవి సెలవులు కొనసాగుతుండగానే శ్రీ చైతన్య, జైన్ పాఠశాలలో ముందస్తుగా అడ్మిషన్లు చేపడుతున్నట్లు సమాచారం. సగం ఫీజు వసూలు చేసి ఆ పై పుస్తకాలు కూడా పంపిణీ చేసేస్తున్నారు. ఫీజు చెల్లించుకోకుంటే అడ్డమైన నిబంధనలు చెప్పి మళ్లీ రండి అని విద్యార్థుల తల్లిదండ్రులను పంపించేస్తున్నారు. పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డు ఏర్పాటు చేసి పాఠశాలలో మాత్రం యథేచ్ఛగా అడ్మిషన్లు చేపడుతున్నారు.

కనిపించని నోటీసు బోర్డు

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కార్పొరేట్, ప్రైవేట్ వైపు మొగ్గుచూపుతున్నారు. దీని ఆసరాగా తీసుకున్న కార్పొరేట్, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు నిబంధనలకు నీళ్లొదిలేశాయి. నిబంధనల ప్రకారం పాఠశాలల్లో తాము వసూలు చేసే ఫీజు వివరాలను తరగతుల వారీగా నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ ఈ నిబంధనలు శ్రీ చైతన్య, జైన్ పాఠశాలలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు.

అమ్మ ఒడి వర్తింపుపై అనుమానాలు

కదిరి పట్టణంలో గత ఏడాది జూన్ మాసం లో శ్రీ చైతన్య విద్యా సంస్థ తమ కార్యకలాపాలు చేపట్టింది. అయితే బైస్కోడ్ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి రిజిస్ట్రేషన్ లేకపోయినప్పటికీ అదే నెలలో స్కూల్ ప్రారంభించింది . అయితే ఆలస్యంగా అక్టోబర్ మాసంలో పాఠశాల అనుమతి ధ్రువీకరణ పొందింది. అప్పటికే పిల్లలకు హాజరు 70 శాతం పూర్తి కావడంతో అప్పటివరకు ఆ స్కూల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు ఇతర పాఠశాలలో చదివినట్లు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టిసి) లు సమర్పించలేదు. దీంతో పిల్లల హాజరు లేకపోవడంతో 2022 – 23 విద్యాసంవత్సరానికి ఆ పాఠశాలలో చదివిన విద్యార్థులకు అమ్మఒడి పథకం వర్తించకపోయినట్లేనా అన్న అనుమానం విద్యార్థుల తల్లిదండ్రులలో నెలకొంది.

మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు

మున్సిపాలిటీ పరిధిలో శ్రీ చైతన్య, జైన్ పాఠశాల యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ తల్లిదండ్రులను నిట్టనిలువున ముంచేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో జోగుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కరువుకు నిలయమైన కదిరి ప్రాంతంలో కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు దందాకు పాల్పడుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నత అధికారులు స్పందించి నిబంధనలు పాటించని కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

విద్యాశాఖ నిబంధనలకు తిలోదకాలిస్తూ ఏప్రిల్ మాసం నుండి ముందస్తుగా అడ్మిషన్లు ప్రారంభించిన కదిరి పట్టణంలోని శ్రీ చైతన్య, జైన్ పాఠశాలలపై పది రోజుల క్రితమే మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. ఇప్పటికైనా జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బాబ్జాన్
ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

చర్యలు తీసుకుంటాం

జూన్ 12 వరకు స్కూళ్లకు వేసవి సెలవులు ఉన్నాయి. అప్పటివరకు ఎలాంటి అడ్మిషన్లు చేపట్టరాదు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా కదిరి పట్టణంలోని కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టినా, పుస్తకాలు విక్రయించినా అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం.

చెన్నకృష్ణ
ఎంఇఒ కదిరి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, డిఆర్ఒ కొండయ్య

అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపుతాం

గ్రీవెన్స్ రీఓపెన్ కాకుండా చర్యలు - కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చే అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపి అవి రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డికి కలెక్టర్ అరుణ్‌బాబు వివరించారు. గురువారం అమరావతి నుంచి జగన్‌కు చెబుదాం ఆరోగ్యం, ఐసిడిఎస్ పరిధిలో ప్రభుత్వ పథకాలు, ఎస్‌టిజి ఇండికేటర్స్, విద్యా, గ్రామ, వార్డు సచివాలయాలు, స్పందన గ్రీవెన్స్, గడపగడపకూ మన ప్రభుత్వం తదితర అంశాలపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో పర్చువల్ విధానంలో సమీక్షించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్లతో పాటు డిఆర్ఒ కొండయ్య, సంబంధిత అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన గ్రీవెన్స్ గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. రీ ఓపెన్ అయ్యేందుకు ఎలాంటి అస్కారం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ పరిధిలోని సిసి రోడ్ల నిర్మాణం, ఎస్‌పిడిఎస్‌ఎల్ పరిధిలోని విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కొన్ని గ్రీవెన్స్ పరిష్కారానికి నిధులు అవసరమవుతాయని, తగిన నిధులు విడుదల చేయాలని కలెక్టర్ కోరారు. ఐసిడిఎస్ పరిధిలోని ప్రభుత్వ పథకాలు ఎస్‌టిజి ఇండికేటర్స్‌లో పురోగతి చూపించేందుకు గడపగడ పకూ మన ప్రభుత్వం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ కృష్ణారెడ్డి, నోడల్ అధికారి శివారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మధులత, భవాని శంకర్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డీఈఒ మీనాక్షి, ఐసిడిఎస్ పీడీ కృష్ణకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న

ప్రజాశక్తి -పెనుకొండ

ఇల్లు లేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, సహాయ కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో పేదలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా గౌరవా ధ్యక్షురాలు దిల్షాద్ మాట్లాడుతూ పెనుకొండ పట్టణం నగర పంచాయతీగా అభివృద్ధి చెందడంతో పాటు కియా పరిశ్రమ రాకతో ఈ ప్రాంతంలో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయన్నారు. దీంతో రోజువారి పనులు చేసుకునే పేదలకు అద్దె భారంగా మారిందన్నారు. దీంతో వారు ఇళ్ల స్థలాల కోసం రెండు నెలల క్రితం సబ్ కలెక్టర్, తహశీల్దార్‌కి వ్యక్తిగతంగా అర్జీలు ఇచ్చారన్నారు. అయితే అధికారులు ఆర్థిక, రాజకీయ పలుకుబడి ఉన్న వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల స్వాధీన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

తహశీల్దార్ కార్యాలయంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, ఐద్వా జిల్లా గౌరవా ధ్యక్షురాలు దిల్షాద్

దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ అర్జీలను ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌కు పంపించామని తెలపడంతో సంతృప్తి చెందని పేదలు అధికారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో తహశీల్దార్ సమక్షంలో సంఘం నాయకులతో మున్సిపల్ కమిషనర్, విఆర్వోలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి అర్హులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి, 150 మంది పేదలు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ప్రతిరోజూ 'స్పందన'

లేపాక్షి : మండల పరిధిలోని ప్రతి సచివాలయంలో ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపిడిఒ నరసింహనాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, ప్రతి శాఖ సిబ్బంది తప్పక హాజరవ్వాలని, హాజరు కాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హాజరయ్యేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. 'స్పందన' సమయంలో ఫీల్డ్ వర్క్ అని బయటకు వెళ్లకూడదన్నారు.

ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలి

ఐద్వా జిల్లా గౌరవాధ్యక్షురాలు దిల్షాద్

ప్రజాశక్తి -పెనుకొండ

బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయడంతో పాఉ ఫోక్సో, నిర్భయ కేసులు నమోదు చేసి ఎంపి పదవి నుంచి సస్పెండ్ చేయాలని ఐద్వా జిల్లా గౌరవాధ్యక్షురాలు దిల్షాద్ డిమాండ్ చేశారు. రెజ్లర్లకు మద్దతుగా గురువారం ఐద్వా జిల్లా కార్యదర్శి గౌతమి అధ్యక్షతన పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందుకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా దిల్షాద్ మాట్లాడుతూ 37 రోజుల నుంచి ఢిల్లీలో మహిళా రెజ్లర్లు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలపై వేధింపులు ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలపై వివక్ష, అంటరానితనం చూపుతుందనడానికి ఈ సంఘటన నిదర్శనమన్నారు. మహిళా రెజ్లర్ల పోరాటానికి దేశవ్యాప్తంగా అనేక వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని, ప్రత్యక్షంగా ఐద్వా వారి పోరాటానికి సంఘీభావం తెలుపుతుందన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి వారికి న్యాయం చేయాలని, లేనిచో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా గౌరవాధ్యక్షురాలు దిల్షాద్

పారిశుధ్య కార్మికుల సమస్యలపై 31న రాష్ట్రజాతా

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-మడకశిర రూరల్

పారిశుధ్య కార్మికుల సమస్యలపై ఈ నెల 31న రాష్ట్ర జాతా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. మడకశిర పట్టణంలో గురువారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలపై ఈ నెల 31న రాష్ట్రజాతా హిందూపురంలో ప్రారంభమై 9వ తేదీన విజయవాడ కు చేరుకుంటుందన్నారు. అనంతరం రాష్ట్ర జాతా కరపత్రాలను విడుదల చేశారు. పారిశుధ్య కార్మికులు పట్టణ ప్రజలకు పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులో పౌర సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కొవిడ్ వారియర్స్‌గా, ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ప్రాణాలకు తెగించి సేవలందించారన్నారు. కావున గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జగన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు బాబు, బాలు, శ్రీనాథ్, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రజాతా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ఉపాధి పనుల పరిశీలన

బత్తలపల్లి : వలసల నివారణ కొరకు చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో కూలీలు కనీస వేతనం తగ్గట్టు పనులు చేయాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీదేవి కూలీలకు సూచించారు. గురువారం మండలంలోని సంజీవపురం వద్ద చేపడుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులలో ఒక్కొక్క కూలి కనీసం ఒక మీటరు పని చేసినట్లయితే కనీస వేతనం రూ. 272 దక్కుతుందన్నారు. అంతకుముందు సంజీవపురం సచివాలయాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న నాడు నేడు పనుల ప్రగతి, డిజిటల్ అక్నాలజీమెంట్ పనులు, గర్భిణుల సర్వే, వారికి అందుతున్న పౌష్టికాహార వివరాలు, ఆరోగ్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రేషన్ బియ్యం సక్రమంగా అందించాలి

పుట్టపర్తి రూరల్ :గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని సక్రమంగా అందజేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణ రెడ్డి ఆదేశించారు. పుట్టపర్తి మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ భవనంలో ఏడు మండలాల ఎండియు ఆపరేటర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఐరిష్ యంత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా వంశీకృష్ణరెడ్డి మాట్లాడుతూ రేషన్ బియ్యం పంపిణీ విషయంలో గ్రామాల్లో జాప్యం జరుగుతుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. డీలర్లు, ఎండియు వాహన ఆపరేటర్ల నిర్వాకం వల్లే ఈ జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోందని భవిష్యత్తులో అలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వేలిముద్రలు పడని లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆపరేటర్లకు ఐరిష్ పరికరాలను అందిస్తోందని వికలాంగులు, వేలిముద్రలు రాని వారికి ఈ యంత్రాలను ఉపయోగించి రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. గతంలో వాలంటీర్లకు ఆథెంటిఫికేషన్ ఉండేదని ఇప్పుడు ఎండియు వాహనాల ఆపరేటర్లకే ఈ అవకాశం కల్పించామని 95 సంవత్సరాలు పైబడిన వద్ధులకు సైతం ఐరిష్ రాకపోతే వారికి వాలంటీర్ ద్వారా రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్‌డిటిలు స్వాతి , రమాదేవి , శంకర్, గోరంట్ల, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, నల్లమాడ, ఓడిసి, అమడగూరు, మండలాల ఎండియు వాహన ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

పుట్టపర్తి అర్బన్ : ఎస్సీ వర్గీకరణ చేసే వరకు పోరాటం ఆగదని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్ తెలిపారు. గురువారం స్థానిక సాయి ఆరామంలో తాలూకా అధ్యక్షులు రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయనతోపాటు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాకేతి మధుసూదన్ మాట్లాడుతూ ఇప్పటికే 50 రోజులు గ్రామాలలో అనేక కార్యక్రమాల ద్వారా మాదిగలను ఎమ్మార్పీఎస్, ఎంఇఎఫ్ నాయకులు చైతన్యం చేశారన్నారు. గ్రామస్థాయిలో పూర్తి బలోపేతం చేసే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగానే జూన్ 4న సత్యసాయి జిల్లా మాదిగ ఉద్యోగుల మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. మాదిగల శక్తిని, ఐక్యతను చాటడానికి హైదరాబాదులో భారీ బహిరంగ సభను మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిశంకర్, అనంతపురం నగర అధ్యక్షులు నాగభూషణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బేకరీ గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, ఎస్‌టిడి నరసింహులు, ఫోటో సాయి, పైపల్లి నరసింహులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ గంగాద్రి విరాళం అందజేశారు. ఈ మేరకు వారు 50,116లను గ్రామస్తులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి తోయరాజు శర్మ, గంగిరెడ్డిపల్లి గ్రామస్తులు సుబ్బిరెడ్డి, రంగస్వామి, దేవేంద్ర, నాగేంద్ర, వెంకట రాముడు, కిష్టప్ప, శీన, సురేష్ బాబు, అంజి, నరేంద్ర, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మించాలి

మడకశిర రూరల్ : అంబేద్కర్ కమ్యూనిటీ భవనం నిర్మించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కెవిపిఎస్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ బాలాంజనేయులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మడక శిర ప్రాంతంలో దాదాపు 20 వేల మందికి పైగా దళితులు ఉన్నప్పటికీ కమ్యూనిటీ భవనం లేకపోవడం చోద్యమన్నారు. పట్టణంలోని పలు సర్కిళ్లలో ఇప్పటివరకూ సులభ్ కాంప్లెక్స్‌లు, బస్సు సెంటర్లు లేక మహిళలు, ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కెపిహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు అంజప్ప, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా నాయకులు శివప్ప, తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లోటి రామంజి, అంజి, మండల అధ్యక్షుడు చాంద్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని బూచేపల్లి గ్రామానికి చెందిన రామచంద్ర కుటుంబానికి ఎమ్మెల్యే శంకరనారాయణ ఆర్థిక సాయం అందజేశారు. వైసిపి నాయకులు రామచంద్ర ఇటీవల మృతిచెందాడు. ఈ విషయం తెలియడంతో ఎమ్మెల్యే గురువారం ఆ గ్రామం వెళ్లి రామచంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే తక్షణ సాయం కింద రూ. 20 వేలు అందజేశారు. ఆయన వెంట సర్పంచి నర్సిరెడ్డి, ఎంపిటిసి ఓబుల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కలిగేరి శంకర్‌రెడ్డి, ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండలపల్లి ముసలిరెడ్డి, ఆనంద్, రాజారెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పెత్తందారుల పక్షం : వైసిపి

హిందూపురం : తెలుగుదేశం పార్టీ అధినేత పెత్తందారుల పక్షమనిఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ విమర్శించారు. చంద్రబాబు దళితులపై చేసిన వ్యాఖ్యలతో పాటు, రాజధానిలో పేదలకు ఇస్తున్న ఇంటి పట్టాల విషయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తు పురపాలక సంఘ కార్యలయం ముందు భగత్ సింగ్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్సీ మాట్లాడుతు అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకిచ్చే సెంటు స్థలం 'మీ శవాన్ని పూడ్చడానికి సరిపోతుంద'ంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామిక, అహంకార, పూరితమైనవని వారు విమర్శించారు. ఆ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిఎం జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. పేదలు పేదలుగానే ఉండాలని పెత్తనం తమ చేతుల్లోనే ఉండాలనే స్వభావం చంద్రబాబుది అని వారు విమర్శించారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా పేదలే గెలిచారని, హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా పేదల పక్షానే నిలబడ్డాయని, పేదల తరపున పోరాటం చేసి విజయం సాధించామని అన్నారు. పేదలకు భూములు ఇవ్వాలని ప్రభుత్వమే పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. చంద్రబాబు సమాధి అన్న ఆ సెంటు స్థలంలోనే పేదలు టీడీపీని సమాధి చేయనున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రచనలతో ప్రజల్లో చైతన్యం తేవాలి

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

కవులు, రచయితలు వారు రచించే రచనల ద్వారా ప్రజలు చైతన్య వంతుల్ని చేయాలని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. గురువారం స్థానిక పెన్షనర్ల భవనంలో తపనా సాహిత్య వేదిక, మనోజ్ఞ సాహిత్య వేదిక సంయుక్తం ఆధ్వర్యంలో కవి, రచయిత ఆచార్య ఎండ్లూరి సుధాకర్ రచించిన నజరానా పుస్తకావిష్కరణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవి, రచయిత సడ్లపల్లె చిదంబరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఇక్బాల్ హాజరయ్యారు. మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ నాగశేషు పుస్తక పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కవులు ఒక రకమైన మూస పద్ధతిలో మరీ భిన్నంగా ఆలోచిస్తూ కవిత్వాలను, రచనలు చేస్తున్నారన్నారు. హృదయ స్పందన లేని చదువు వృథా అని కవి భావాలను మనసుతో ఆకళింపు చేసుకోవాలని అన్నారు. కవి కోణం ఒక్కటే కాదని, అనేక కోణాలు ఉంటాయన్నారు. కవి ఒక పదంతో విప్లవాలను పుట్టించగలరని యుద్ధాలను సృష్టించగలరని అన్నారు. మనలో చర్యలను, సునితత్వాన్ని, ప్రేమతత్వాన్ని, సేవాతత్వాన్ని ప్రేరేపించగలరన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పలు కవిత్వాలు చదివి వినిపించి, భావాలను వివరించారు. అనంతరం కార్యక్రమం నిర్వహించిన మదన్ మోహన్ రెడ్డిని అభినందించి, పుస్తకాల ప్రచురణకు రూ.5 వేలను విరాళంగా అందజేశారు. అలాగే సడ్లపల్లె చిదంబర్ రెడ్డి స్థానిక మాండలికంలో రాసిన పలు పుస్తకాలను కొనుగోలు చేసి, మరికొన్నింటికి స్పాన్సర్షిప్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగాకవులు, రచయితలు మాట్లాడుతూ ఒక వర్తమాన సమాజం గురించి తెలిసిన కవి ఆచార్య ఎండ్లూరి సుధకార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు ఉపన్యాసకులు డాక్టర్. నాగశేషు, ఆల్ హిలాల్ ఆంగ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అక్బర్ షరీఫ్, డాక్టర్ ఏటిగడ్డ అశ్వత్థనారాయణ, యువకవి గంగాధర్, దళితరచయిత గంగాధర్, శొంఠిజయప్రకాష్, కల్లురు రాఘవేంద్ర రావు, ఎన్.రాజశేఖరరెడ్డి, ఉమర్ ఫరూక్, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న పీడీ

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ రామాంజనేయులు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన అమృత్ సరోవర్ కింద చేపట్టిన చెరువులో పూడికతీత పనులు పరిశీలించారు. మట్టిని చెరువు కట్టలపై వేస్తే కట్ట నాణ్యతగా ఉంటుందని అన్నారు. అలాగే మట్టిని రైతులు పొలాలకు తరలించుకుంటే పొలాలకు అనువుగా ఉంటుందన్నారు. కూలీలకు రోజువారిగా కనీస వేతనం రూ.272 వచ్చేలా చూడాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రెహానాబేగం, ఎంపీడీవో డి. అంజనప్ప, ఏపీవో మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఆధునీకరణ పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - కదిరి టౌన్

రూ. 2.8 కోట్లతో చేపడుతునఏన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భృగుతీర్థం కోనేరు ఆధునికీకరణ పనులకు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భృగుతీర్థం ఆధునికీకరణ పనులు చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఇదివరకే దాదాపు రెండు కోట్ల రూపాయలతో ఆధునికీకరణ పనులు పూర్తి చేశామని, అకాల వర్షాలతో వరదలు రావడం వల్ల మొత్తం చేసిన పనులు దెబ్బతిన్నాయన్నారు. దీంతో భృగుతీర్థంను భక్తులకు అందుబాటులోకి తీసుకురాలేకపోయామన్నారు. భక్తుల సౌకర్యార్థం భృగుతీర్థంను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో రూ. 2.08 కోట్ల రూపాయలను వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. అతి త్వరలోనే పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ఛైర్మన్ గోపాలకృష్ణ, కార్యనిర్వాహణాధికారి పట్టం గురు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ కళాశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హిందూపురం పట్టణంలో ఉన్న నారాయణ కళాశాల ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తు, అడ్మిషన్లు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఒక్కొక్క విద్యార్థి దగ్గర రూ.40 వేల నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఎంసెట్, జెఇఇ మెయిన్స్ పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులని ఆకర్షించి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా పాఠ్యపుస్తకాలు పేరుతో అదనంగా రూ. 6 వేల నుంచి 8వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారన్నారు. విద్యను వ్యాపారం చేసిన నారాయణ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కళాశాలపై ప్రత్యక్ష దాడులకు పాల్పడుతామని, దానికి పూర్తి బాధ్యత విద్యాశాఖ అధికారులే వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష కుమార్, నవీన్, లిఖిత్, భగత్, మహేష్, వినోద్, ప్రసన్న, రోహిత్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యమే ప్రభుత్వ ధ్యేయం

వాలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-హిందూపురం

మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని...దానికి నిదర్శనం గ్రామ, వార్డు స్థాయిలో సచివాలయల ఏర్పాటు, ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ఏర్పాటు అని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ ఇక్బాల్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన పురపాలక సంఘ వ్యాప్తంగా ఉత్తమ సేవలను అందించిన వార్డు వాలంటీర్లలకు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబివుల్లాతో పాటు కౌన్సిలర్లు మల్లికార్జున, సునీత రెడ్డి, చిన్నమ్మ, రహమత్ బి, రోషన్ అలీ, నాగేంద్ర బాబు, మల్లికార్జున, ముస్తాక్ పటేల్, మద్దెన జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని గీతా మందిరంలో గురువారం నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే. పీవీ సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమనీ, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. వాలంటీర్ల పని తీరును గుర్తించి ప్రభుత్వం వారికి సేవవజ్ర,సేవరత్న,సేవమిత్ర పురస్కారాలతో సత్కరిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా వాలంటీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : వైసిపి ప్రభుత్వంలో కులం, మతం, ప్రాంతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలో ఉత్తమ సేవలందించిన గ్రామ, వార్డు, సచివాల య వాలంటీర్లకు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చా క దాదాపు 25 సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసి స్వచ్ఛందంగా సేవలందించేం దుకు ముందుకొచ్చిన 2.66 లక్షల మంది మహా సైన్యమే వాలంటీర్ వ్యవస్థ అన్నారు. దేశంలో మునుపెన్నడూ లేనివిధంగా పేదలకు మంచి చేయాలనే తపన, తాపత్రయంతో నేరుగా గడప గడపకూ వెళ్లిసంక్షేమ పథకాలను అందజేస్తున్న వాలంటీర్లకు వరుసగా మూడో ఏడాది "వాలం టీర్లకు వందనం" కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా మండలంలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు వాలంటీర్లను శాలువా, పూలహారాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ తిమ్మయ్య, సర్పంచిలు, ఎంపిటిసిలు, ఎంపిడిఒ విల్సన్, అధికారులు, మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభా క్రికెటర్లను గుర్తిస్తాం

ప్రజాశక్తి కదిరి టౌన్

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభా క్రికెటర్లను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం కదిరి పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రాలో అన్ని జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహిస్తామని ప్రతిభ ఉన్న క్రికెటర్లకు అన్ని విధాలుగా ఆంధ్ర క్రికెట్ సంఘం అండగా ఉంటుందని చెప్పారు. అనంతపురం జిల్లాకు చెందిన అనూష అండర్ – 20 దేశ జట్టుకి ఎంపిక అవడం పట్ల ఆంధ్ర క్రికెట్ సంఘం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. ఆమెకు అన్ని విధాలుగా ఆంధ్ర క్రికెట్ సంఘం అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు శరత్ చంద్రారెడ్డి నాయకత్వంలో ఇప్పటికే క్రికెటర్లకు పింఛను ఇచ్చిన మొదటి రాష్ట్రం దేశంలో ఆంధ్ర అని చెప్పారు. ఆంధ్ర క్రికెట్ ఉద్యోగస్తులకు వేతనాలు పెంచామని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు హెల్త్ కార్డులను, ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మౌలిక వసతులు పెంచుతున్నామని అన్ని జిల్లాలలో క్రికెట్ మైదానాలు సొంత స్టేడియంలో నిర్మించాలన్నదే ఆంధ్ర క్రికెట్ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పులివెందులలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నామని ఇప్పటికే రెండు మైదానాలను సిద్ధం చేశామని చెప్పారు. అదేవిధంగా కడప వైయస్ రాజారెడ్డి స్టేడియంకు ఫ్లడ్ లైట్స్‌ను మంజూరు చేశామని వాటిని కూడా పరిశీలించనున్నామని గోపీనాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జోనల్ పరిధిలో క్రికెట్ మౌలిక వసతులను పెంచాలని నిర్ణయించామని భవిష్యత్తులో మంగళగిరి క్రికెట్ స్టేడియంకి కూడా ఫ్లడ్ లైట్స్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. కదిరికి వచ్చిన రాష్ట్ర కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డిని ఆంధ్ర వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి, సీనియర్ క్రికెటర్లు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వెంకటేశులు, శ్రీనివాస్ రెడ్డి, జయచంద్రారెడ్డి, ప్రసాద్ సన్మానించారు.

ప్రభుత్వం మెడలు వంచి బకాయిలు రాబట్టుకుంటాం

ప్రజాశక్తి-హిందూపురం

మూడు దశలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఉద్యమాలు చేస్తుంటే వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సత్తా ఎంటో ప్రభుత్వానికి చూపిస్తామని ఎపి జెఎసి జిల్లా అధ్యక్షులు మైనూద్దీన్ హెచ్చరించారు.ఉద్యోగుల ఆవేదన చెబుదాం కార్యక్రమంలో భాంగా గురువారం హిందూపురం పార్లమెంట్ తెదేపా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి అమర్నాథ్‌లను కలసిన నాయకులు తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ ఉద్యోగుల సంఘం జిల్లాఅధ్యక్షులు, రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు నరసింహులు, గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో ఉద్యోగులు ఏపీజేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం బొప్పిరాజు నాయకత్వంలో 77 రోజుల నుంచి ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోక అణచివేత చర్యలకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉద్యోగులకు చెల్లించాల్సిన ప్రతి పైసా బకాయిని ప్రభుత్వం మెడలు వంచి రాబట్టుతామన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు అందించటంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని ఇలాంటి వారిపై ప్రభుత్వం

వినతిని అందిస్తున్న ఎపి జెఎసి నాయకులు

అలసత్వం ప్రదర్శించటం బాధాకరమని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు ఎంతో శ్రద్ధ వహిస్తున్నాయని, ఇక్కడ ఉద్యోగుల పట్ల ఈ విధమైన వైఖరి ప్రదర్శించటం తగదని అన్నారు. సీపీఎస్ రద్దు చేయాలని, పేస్కేల్ అమలు చేయాలని, అవుట్‌సోర్సింగ్, ఒప్పంద ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసి ఈ సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించేలా ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏపీ జెఎసి చేపట్టబోయే ఉద్యమాలకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు అశ్వర్థప్ప, హరినాథ్, శరణ్, రాజేష్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మృతిని జీర్ణించుకోలేక కుమారుడి ఆత్మహత్య

ప్రజాశక్తి-బత్తలపల్లి

కుటుంబానికి పెద్ద దిక్కు అయిన తండ్రి ఆత్మహత్య చేసుకున్న నాలుగు రోజులకే తనయుడు కూడా తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని డి.చెర్లోపల్లిలో చోటుచేసుకుంది. మృతుని భార్య కవిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు... డి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన బెస్త చిన్న నారాయణ నాలుగు రోజుల క్రితం ఊజీ మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న చిన్ననారాయణ నొప్పిని తట్టుకోలేక ఊజీమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి మరణానిన జీర్ణించుకోలేని చిన్ననారాయణ కుమారుడు నరేష్ అప్పటినుంచి తరచూ మనోవేదనకు గురయ్యేవాడు. ఈ నేపథ్యంలో తన తండ్రి అయిదు రోజుల దినకర్మకు అవసరమైన సామాగ్రి కొన